# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 16 అక్టోబర్ 2024 | పేజీలు 11


## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

### ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పీని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరితగతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని ఎస్పీ మణికంఠచందోలు సంభందిత అధికారులను ఆదేశించారు.



## నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్
## భూసేకరణ పనులను వేగవంతం చేస్తాం

### జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
కేంద్ర ప్రభుత్వ ప్రగతి కార్యక్రమం పనుల పురోగతిపై ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న కేంద్ర రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ప్రిన్సిపల్ సెక్రెటరీ రవాణా, ఆర్‌అండ్‌బి కాంతిలాల్ దండేలతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లు, జెసిలతో, సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో మంగళవారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించగా నడికుడి – శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన పెండింగ్ పనుల పురోగతిపై తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జెసి శుభంబన్సల్‌తో కలిసి పాల్గొన్నారు. సిఎం కార్యదర్శికి కలెక్టర్ వివరిస్తూ తిరుపతి జిల్లాలో నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న సుమారు 182ఎకరాల డికేటి భూములకు సంబంధించిన పెండింగ్ అవార్డు పాసింగ్ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే తిరుపతి బైపాస్ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పురోగతి సాధిస్తామని తెలిపారు. సెక్రెటరీ మాట్లాడుతూ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచిస్తూ, పెండింగ్ నిధులపై సమీక్షించారు.

## అర్థాంతరంగా ఆగిన ఆసుపత్రి
# నూతన భవన నిర్మాణం

**పులిచెర్ల ప్రభుత్వాసుపత్రిలో అపరిశుభ్రత**
**పట్టించుకునే నాథుడే కరువయ్యారు**
**ఆసుపత్రి భవనాన్ని పూర్తి చేయాలని ప్రజల వేడుకోలు**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**
చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం అర్థాంతరంగా ఆగిపోవడంతో ఆసుపత్రి ఆవరణంలో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారైంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పర్యవేక్షణ లోపంతో ఆసుపత్రి ఆవరణంలో పిచ్చి మొక్కలు అధికంగా పెరిగిపోవడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యారని రోగులు వాపోతున్నారు. పాత భవనంలోనే వైద్యులు రోగులకు వైద్య సేవలను అందించడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ప్రతినిత్యం రోగులు ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకుని వెళుతుంటారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నూతన ఆసుపత్రి భవనాన్ని అంకొరగానిర్మించి మధ్యలో నిర్మాణాలు ఆపివేయటంతో ఆసుపత్రి ఆవరణంలో వేపుగా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో ఆసుపత్రుల్లోకి వెళ్లాలంటే రోగులు భయోందోళనలు గురికావలసి వస్తున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఆరోగ్య సమస్య వచ్చినా కొన్ని మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని సంబంధిత సిబ్బంది తెలియజేయడంతో ప్రైవేట్ మందుల దుణాలలో మందులను కొనుగోలు చేయవలసి వస్తున్నదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వాసుపత్రిలో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురికావలసి వస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సాధించి నూతన భవనాన్ని పూర్తిచేసి రోగులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.




## భారీ వర్షాల నేపథ్యంలో
# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది

### చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరికలతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. రెవెన్యూ,పోలీసు మండల స్థాయిలోని అన్ని లైన్‌డిపార్ట్మెంట్స్ సమన్వయంతో పని చేసేందుకు తగు ఆదేశాలు జారీ చేసామని, జాతీయ రహదారుల్లో వర్షాల వల్ల ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నామని, భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ప్రతి మూడు గంటలకు ఒకసారి నివేదికను తీసుకొంటున్నామని, పంట ఉత్పత్తులకు నష్టం కలవకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రైతులను అప్రమత్తం చేశాం. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం, గురువారం రోజుల్లో భారీ స్థాయిలో వర్షాలు చూసే అవకాశం ఉందని, విపత్తు పరిస్థితులను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356, ల్యాండ్ ఫోన్ నెంబర్ 08572-242777, ఈ నెల 15, 16వ తేదీలలో పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందని, వర్షాలు కురిసే సమయంలో ప్రజలు ఇంటికే పరిమితం కావాలని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులపై రెవెన్యూ, పోలీసు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగాఉండాలని కలెక్టర్ ఆదేశించడం జరిగిందని తెలిపారు.



## తుఫాన్ వల్ల ప్రజలకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశాం

### నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య



8 లో




## కోట చెరువు పరిశీలించిన సిఐ, ఎస్ఐ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న కోట చెరువును సీఐ హనుమంతప్ప ఎస్ఐ రాజకుమార్ పరిశీలించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ వారి యొక్క విజ్ఞప్తి ఏమనగా, ప్రస్తుతం బంగాళాకాతంలో ఏర్పడిన అల్పపీడనం భలపడి రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రభుత్వం వారు చిత్తూరు జిల్లాను రెడ్ అలెర్ట్‌గా ప్రకటించినారు. కావున లోతట్టుప్రాంతాల ప్రజలు మరియు పాడు బడిన ఇల్లలో నివాసం వుండేవాళ్ళు సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసినదిగా కోరడమైనది. అదేవిదంగా కార్వేటినగరం సీఐ హనుమంతప్ప, కార్వేటినగరం ఎస్ఐ మండల పరిదిలోని వాగులు, వంకలు పరిశీలించి అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ళలో నుంచి భయటకు రాకూడదని తెలపడమైనది. ఏదైనా అత్యవసరం అయితే కార్వేటినగరం సిఐగారిని లేదా ఎస్ఐని సంప్రదించవలసినదిగా కోరడమైనది, అత్యవసర సమయాలలో 9440900689, 9440900690లకు సంప్రదించవచ్చునని, 24 గంటలు పోలీస్ వారు ప్రజలకు అందు బాటులో ఉంటారని తెలుపడమైనది.

## తొందరపడి నార్లు వేయరాదు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఏడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని రైతులు



ముందుగా తొందర పడి నారు మడులు వేయకూడని మండల వ్యవసాయశాఖ అధికారి ప్రవీణ అన్నారు. రాష్ట్రప్రభుత్వం రైతుల సమస్యల కోసం ప్రతిష్టాత్మకం గా ఏర్పాటు చేసిన పొలం పిలు స్తుంది కార్యక్రమం మండలం లోని పెళ్లకూరు కొత్తూరు గ్రామంలో నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రవీణా మాట్లాడుతూ ఏడతెరిపి లేకుండా వర్షాల ముందు గతంలో రైతులు నారు పోసిఉంటే నారు పోసిన పొలంలో నీరు నిల్వ లేకుండా చూడాలని రైతులకు చూసించారు. అదేవిదంగా పశువర్ధక శాఖ ఎడి ధనంజయులు మాట్లాడుతూ గొర్రెలలో నట్టల వ్యాధికి అలాగే పశువులలో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాల గురించి రైతులకు వివరించారు. అనంతరం సబ్సిడీ ద్వారా పశుపోషణ దాణాను రైతులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ చెంబేడు వైద్యులు గుణశేఖర్ విఎఎ ప్రదీపిక అశోక్ పాల్గొన్నారు.

## తుఫాన్‌లో కూడా పనిచేస్తున్న పాఠశాలలు

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు రోజులు తుఫాన్ అని స్కూల్స్ అండ్ కాలేజెస్‌కి సెలవులు ప్రకటించారు. ఆదేశాలు పాటించ కుండా శ్రీచైతన్య స్కూల్స్‌లో క్లాసులు జరుగుతు న్నాయని తెలిసి కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్, ఎంఈఓ ఇతర అధికారులు తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు ఇక్కడ మూడు రోజులు తుఫాన్ సెలవులు ప్రకటించిన మీరు స్కూల్స్ నడపడం వల్ల ఇందులో ఉన్న స్టూడెంట్స్



కి హానికరమని, తక్షణమే ఇక్కడ నుంచి స్టూడెంట్స్‌ని వాళ్ల ఇంటికి పంపాలని శ్రీ చైతన్య ఇన్చార్జ్‌ని ఆదేశించారు. తక్షణమే స్టూడెంట్స్‌ని వాళ్ళ ఇంటికి పంపారు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చెక్ బౌన్స్ కేసులో రేణిగుంటలోని ప్రముఖ విద్యాసంస్థల ఛైర్మన్ డి.మోహన్ రెడ్డికి ఏడాది జైలు శిక్షతో పాటు, తీసుకున్న రూ.14 లక్షలు చెల్లించాలని తిరుపతి మొదటి అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సత్యకాంత్ కుమార్ గురువారం తీర్పు వెల్లడించారు. ఫిర్యాదుదారు తరుపు న్యాయవాదులు ఎన్.శ్రీనివాసరావు, సి.శంకర్ రెడ్డి తెలిపిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2018 నవంబర్ 16న నిందితుడు డి.మోహన్ రెడ్డి రేణిగుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రెడ్డివారి వెంకట సుబ్బారెడ్డి వద్ద రూ.14 లక్షలు డబ్బు అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించే క్రమంలో ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో ఫిర్యాదు దారుడు రెడ్డివారి వెంకట సుబ్బారెడ్డి న్యాయవాదులను సంప్రదించి తిరుపతి కోర్టులో చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశారు. కేసు నిరూపణ కావడంతో నిందితుడికి శిక్ష ఖరారు చేశారు. ఇద్దరు జామీనుదారుల పూచికత్తును కోర్టులో సమర్పించి విడుదలయ్యారు.

## చెంబెడు కాలువలో వ్యర్థాలతో ప్రజలకు అంటువ్యాధులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిసర ప్రాంతాలలో పురపాలక శాఖ అధికారులు డ్రైనేజ్ కాలువలు పూడికతీత పనులు చేపట్టారు. కానీ ఈ డ్రైనేజ్ వాటర్ వర్షపు నీరు అన్ని కూడా బయటకు పోవాలంటే చెంబేడు కాలువ పోవాలి. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ అధికారులు కాలవలో వ్యర్థపదార్థాలను తీయడం మర్చిపోయారు. కొద్దిపాటి వర్షానికి చెరువులా తలపిస్తున్న చెంబెడు కాలువ తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం గ్రామం మీదుగా కన్నలి చెరువులోకి శ్రీకాళహస్తి పట్టణం డ్రైనేజీ నీరు, వర్షపు నీరు చేరుతాయి. కానీ బసవయ్య పాలెం గ్రామంలో ఈ వర్షపు నీరుకు అవరోధాలు చాలా ఉన్నాయి. బసవపాలెం



గ్రామం పూర్తిగా చెత్తాచెదారాల తో వర్షపు నీరు నిల్వ చేరుతూ ఉంది. వర్షపు నీరు వలన ముప్పుకు గురై అంటు వ్యాధు లకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## బలిజ సేవా ట్రస్ట్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఆనందకరం

**కుప్పం, మేజర్‌న్యూస్:** సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్‌ను స్థాపించి రెండుసంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని సద్గురు యోగినారాయణ బలిజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు ప్రభాకర్ పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యులు ఆద్వర్యంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వారు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సద్గురు యోగినారాయణ బలిజ సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం నియోజక వర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని డెమ్ అండ్ డఫ్ స్కూల్‌లో అన్నదానం, గర్భిణీలకు సీమంతం చేయడం, అయోధ్య, కాశీయాత్ర వంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయడం జరిగిందన్నారు. 25మంది సభ్యులతో ఈ ట్రస్టు కొనసాగుతా





ఉందన్నారు. ట్రస్టు స్థాపించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 25 మంది సభ్యులకు సద్గురు యోగి నారాయణ కైవారం తాత ఫొటోలను జ్ఞాపికగా అందించారు. త్వరలో ట్రస్టు ఆధ్వర్యంలో కుప్పం మున్సిపల్ పరిధిలో కైవారం తాత విగ్రహ ప్రతిష్ఠాపన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలసి కైవారం తాత విగ్రహ ప్రతిష్టాపనకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు ప్రభాకర్, వెంకటరమణ బాబు, సత్యేంద్ర శేఖర్, త్రివేణి సత్యేంద్ర శేఖర్, ఆర్.ద్రాక్షాయని, రాజేంద్ర, డి.కె పల్లి మణి, సోమశేఖర్, ఉమాపతి నాయుడు, కిరణ్ (కిట్టు), మంజునాథ్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో కుండ పోత వర్షం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మంగళవారం 6 గం నుండి భారీ వర్షాలు కురవడంతో సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు అయిన వట్రపాళెం సాయినగర్. సూళ్లూరు మహాదేవయ్య నగర్, గ్రామీణ ప్రాంతాల్లో తీర ప్రాంతాలైన కొరిడి పిర్నాడు, కుదిరి గ్రామాల్లో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా గత మూడు రోజులు నుంచి జిల్లా అధికారుల సూళ్లూరుపేట ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నాయుడుపేట డివిజన్ అధికారి కిరణ్మయి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. ఇందులో భాగంగా తీరప్రాంతాలైన తడ మండలం పరిదిలోని కొన్ని గ్రామాలను గుర్తించి పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశారు అంతే కాకుండా హెల్ప్ లైన్ సెంటర్లును కూడ ఏర్పాటు చేసిన సంగతతి తెలిసిందే ఇందులో భాగంగా డివిజన్ స్థాయిలో పోలీసులను కూడ అప్రమత్తం చేశారు. ఈ యొక్క తుఫాను కారణంగా ఇటు ప్రజలకు అటు ఆస్తి నష్టం. పశువులు మేకలు గొర్రెలు కూడ ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రతలో బాగంగా అన్ని చర్యలు చేపట్టుతున్నారు ప్రజలకు కావాలిసిన ఆహార దినుసులను ఆయా రేషన్ షాపులకు పంపడం జరిగింది ఇదే వర్షం మరి కొన్ని గంటలు కురిస్తే ఎగువనున్న కాళంగినది గేట్లు ఎత్తక తప్పదు అప్పుడు సూళ్లూరుపేటకు ముంపు తప్పదన్న భయం ప్రజల్లో ఉంది. అధికారులు మాత్రం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పల్లె పండుగ ద్వారా గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** “పల్లె పండుగ-ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలు” రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. రూ.4,500కోట్లు నిధులతో 30 వేల పనులను చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైందని పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలలో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాకాల మండలం, దామలచెరువు పంచాయతీలో పోలిశెట్టివారిపల్లి, రాజీవ్‌కాలనీ రెండు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టేందుకు విచ్చేశారు. ఎమ్మెల్యే రాకతో పల్లెలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి గ్రామంలోకి ఆహ్వానం పలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కొత్తగా సిమెంటు రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో గ్రామాలలో చోటు చేసుకున్న చీకట్లను పారదోలి అభివృద్ధితో వెలుగులు నింపటానికి ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో వడివడిగా అడుగులు వేస్తున్నదని తెలిపారు. పాకాల పంచాయతీ, దామాల చెరువు మేజర్ పంచాయతీలలో పోలిశెట్టి వారి పల్లి, మౌలాలి పేట,రాజీవ్ కాలనీలలో జడ్పీనిధులు రూ.61లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. పాకాల పంచాయతీ, దామలచెరువు పంచాయతీలోని 28 హెబిటేషన్లను కలుపుకొని రూ.2కోట్ల 65లక్షలు గ్రామాలలో అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, కొత్తగా సిమెంట్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలక ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవసరమైన నీళ్లు, రోడ్లు, డ్రైనేజ్ ఇతర మౌలిక వసతుల కల్పనతో పాటు, రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పింఛన్లను పెంచి అందించామని,రైతులను భయపెడుతూ ఉండిన భూహక్కు చట్టాన్ని రద్దు చేశామని, ప్రతి ఇంటికి 3వంట సిలిండర్లు ఉచితంగా ఇవ్వడానికి సిద్ధం చేశామన్నారు. దీపావళి నుంచి ఉచిత మూడు సిలిండర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై స్పందించిన ఎమ్మెల్యే**

గత కొద్దిరోజులుగా సోషల్ మీడియా వేదికగా ఆధారాలు లేని అసత్య ప్రచారాలపై ఎమ్మెల్యే పులివర్తి నాని ఘాటుగా స్పందించారు. కొంతమంది గ్రూపులు క్రియేట్ చేసి సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు పెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెండు రోజుల క్రితం ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలపై స్పందించి చంద్రగిరి పోలీస్‌స్టేషన్‌లో చట్టపరంగా శిక్షించాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు జవాబు దారుడిగా, ప్రజాసేవ పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల,తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నానని తన పైన బురద జల్లడానికి ప్రయత్నించే వారిని ఎటువంటి పరిస్థితులలో వదిలిపెట్టన న్నారు. తప్పుడు ఆరోపణలతో మనుగడ సాధించలేరని, తన నిబద్ధత పట్ల ఏవైనా తప్పులు ఉంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి తనను నిలదీయ వచ్చునన్నారు. అంతేకానీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడితే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, ఎన్డీఏ కూటమి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ విద్యార్థులు దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్‌లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ విద్యార్థులు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి, ప్రిన్సిపాల్ గీతా దేవి డైరెక్టర్ కుమార్ బోధన సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.



మిద్దెల హరి మాట్లాడుతూ భారత మాజీరాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారతరత్న అయిన డాక్టర్.ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థులు సాధికారతను పెంపొందిచడానికి కృషి చేశారని, తన చివరి దశలో కూడా షిల్లాంగ్‌లో బోధన చేస్తూ మరణించారని ఆయన జయంతిని పురస్కరించుకొని భారత దేశంలో ప్రపంచ విద్యార్థులు దినోత్సవం జరపడం ఆనందకరమని తెలియజేశారు. విద్యార్థులు ఉపన్యాస పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

## రుయాలో గుండె జబ్బుల విభాగం ఏర్పాటు చేయాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి రుయా ఆసుపత్రిలో గుండె జబ్బుల విభాగం ప్రారంభించాలని సామాన్య పేద రోగులకు వైద్య అందించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ మంగళవారం ధర్నా నిర్వహించారు. చింతామోహన్ మాట్లాడుతూ శ్యామలరావు సామాన్య భక్తులని చెబుతుంటారు కదా సామాన్యులు ఆరోగ్యం బాగాలేదు ఎక్కడికి వెళ్తారు. రుయా ఆస్పత్రికి సామాన్య ప్రజలు వస్తూ ఉంటారు. పేదవాళ్లకు గుండె జబ్బులు వస్తే ఎక్కడికి వెళ్లాలి, రుయా హాస్పిటల్ కి రావాలి, గుండె జబ్బుల వల్ల రోజుకి 100 మంది చొప్పున చనిపోతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ శ్యామలరావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిపై స్పందించి నెలలోపు గుండె జబ్బుల విభాగం ప్రారంభించాలి. లేనిపక్షంలో మేము సామాన్య ప్రజల పక్షాన నిలబడి గుండె జబ్బుల విభాగం నిర్మించేంతవరకు పోరాటం చేస్తామని ఆయన డిమాండు చేశారు.




## మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లొద్దు

### సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి

**తడ, మేజర్‌న్యూస్:** అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో తడ మండల పరిధిలోని సముద్రతీరపు లోతట్టుప్రాంతాలలో ఇరకం బీవీ పాలెం ప్రాంతాలలో సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి పర్యటించారు మత్స్యకార జాలర్లతో సమావేశమై అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు సముద్రంలో చేపల వేటకు వెళ్ళద్దని సూచించారు సముద్ర తీరప్రాంతాలలో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని వారికి కావలసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు వారి వెంట తడ ఎంపీడీవో విజయ్ కుమార్, తడ తహసిల్దార్ శరత్ కుమార్, ఎస్సై కొండప్పనాయుడు తడ మండల అధికారులు ఉన్నారు.



## పెద్దకన్నలి చెరువు పరిశీలన

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తొట్టంబేడు మండల పరిధిలో వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్త చర్యగా పెద్దకన్నలి చెరువును తొట్టంబేడు ఎంపీడఓ సురేంద్రనాథ్ అధికారులతో కలసి పెద్దకన్నలి చెరువును మంగళవారం పరిశీలించారు. చెరువు కట్ట పరిస్థితి నీటి పారుదలశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెద్దకన్నలి చెరువు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ స్థానికులకు సూచించారు. అనంతరం బసవయ్యపాళెం గ్రామ సచివాలయంలో అధికారులతో తుఫానుపై సమీక్షించారు. తుఫాను తగ్గేవరకు అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. వర్షం కారణంగా ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ప్రజలు తమ దృష్టికి తీసుకు రావాలని సురేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ పీఆర్డీ తరుణాక్షరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోండి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని యండి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు ప్రజలు సమస్యలు తెలుసుకొనుటకు మంగళవారం గ్రామంలో పర్యటించారు. వీధులులో వర్షపు నీరు నిల్వ ఉండుట గమనించి వెంటనే పారిశుధ్య కార్మికులచే వర్షపు నీరు వెళ్లుటకు దారులు ఏర్పాటు చేయించారు. సర్పంచ్ మాట్లాడుతూ తుపాన్ కారణంగా ఎవ్వరికి ఏ ఇబ్బంది కలిగినా వెంటనే తెలియపరచాలని కోరారు. మీ ముంగిట్లో వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోవాలని తగుజాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి చంద్రకళ, సచివాలయ సిబ్బంది. తెదేపా కమిటీ అధ్యక్షులు రమేష్ యాదవ్, తెదేపా నాయకులు వీరరాఘవులు, కేశవులు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొన్నారు.



## పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ఎంఏ, ఎంకాం, ఎం.యస్సీ, కోర్సుల్లో ఖాళీ సీట్లకు స్పాట్అడ్మిషన్లు గడువు పొడిగిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతవిద్యా మండలి ఆదేశాలతో ఎస్వియులోని, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్ల కార్యాలయంలో 14 నుంచి 21 వరకు సీటు పొందని, పిజీసెట్2024లో ర్యాంకు పొందిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్లతో హాజరై సీటు పొందవచ్చున్నారు. వివరాలకు డీఓఏ డైరెక్టర్ ఆచార్య రమేష్ బాబును లేదా కింది ఫోన్ నెంబర్‌ను 0877-2248589 సంప్రదించాలని కోరారు.

**CHANGE OF NAME**

I, Syed Fabiha Parveen, (Old Name) R/o, 74/98-1, Lohiya Nagar Cuddapah DT AP. Have Changed My Name As SYED FABIHA ALI (New Name), W/O SYED SAZID ALI

## నగరపాలక సంస్థ, తిరుపతి

### బహిరంగ వేలము ప్రకటన

నగరపాలక సంస్థ, తిరుపతికి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌ల నందలి దిగువ చూపిన ఖాళీగా వున్న షాపులకు వాపసు చేయని డిపాజిట్ పద్ధతిపై స్వాధీనము చేసిన తేది నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు బహిరంగ వేలము **తేది: 25-10-2024న ఉదయం 11-00 గంటలకు** తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయము నందు నిర్వహించబడును.

| వ. నెం. | షాపింగ్ కాంప్లెక్స్ పేరు | షాపు నెం. | వేలము రోజున చెల్లించవలసిన డిపాజిట్ మొత్తము |
|---|---|---|---|
| 1. | ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్టులోని ఐ.టి.ఎమ్.హెచ్.డి. క్రింద నిర్మించిన షాపు రూములు | 2,4,5,8,9,24,61 | రూ.1,00,000/- |
| 2. | స్విమ్స్ ఎదురుగా గల పాత అలిపిరి రోడ్డు నందు గల షాపు రూములు | 5 | రూ.1,00,000/- |
| 3. | లీలామహల్ షాపింగ్ కాంప్లెక్స్ | 17,20,22,24,34, 53,55,57 | రూ.10,000/- |
| 4. | కృష్ణాపురం ఠాణా దగ్గర గల ఈ-సేవ షాపింగ్ కాంప్లెక్స్ | 3 | రూ.25,000/- |

**షరతులు**

1. షాపు రూముల కేటాయింపు నగర పాలక చట్టం / ఆయా షాపు రూముల జిల్లా గెజిట్టులోని నిబంధనలకు లోబడి జరుగును.
2. హెచ్చు వేలంపాట మొత్తమును ఆమోదించుటకు లేదా నిరాకరించుటకు కౌన్సిలు వారికి పూర్తి అధికారము కలదు.
3. డిపాజిట్ మొత్తము బహిరంగ వేలమునకు ముందుగానే చెల్లించవలెను.
4. ఏదేని జాతీయ బ్యాంకు నుండి బ్యాంకు గ్యారెంటీ/సాల్వేన్సు సర్టిఫికేటును కౌన్సిల్ వారు పాట ఖాయపరచిన 7రోజుల లోపల సమర్పించవలయును.
5. ఏదేని అనివార్య కారణము చేత వేలము పాటను వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు కమీషనరు వారికి పూర్తి అధికారము కలదు.
6. నగర పాలక సంస్థ చట్టము మరియు సదరు షాపు రూములకు అన్వయించు గెజిట్టు నెం.231/2007, తేది 07-12-2007 లోని నిబంధనలకు బద్ధుడై వ్యవహరించవలెను.
7. షాపు రూమును సబ్ లీజుకు యివ్వరాదు.
8. హెచ్చుపాటదారుడు నిర్ణయించిన నెలసరి అద్దెను ప్రతి నెల 10వ తేది లోపు నగర పాలక సంస్థ ఖజానాలో చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల నెలకు నూటికి రూ.2.50/-లు ప్రకారము అపరాధ రుసుము వసూలు చేయబడును.
9. హెచ్చుపాటదారునికి తనకు కేటాయించబడిన షాపులలో వంటలు మొదలగు అగ్నితో కూడిన పనులు చేయరాదు. అనగా టిఫెన్ అంగళ్ళు, హోటల్స్, కిరసనాయిలు మొదలగు నిప్పు అంటించుకొను యితర వస్తువులు అమ్మరాదు. ఈ షరతులు యిడబుల్ ఆయిల్‌నకు వర్తించదు. సిమెంటు గాని, ఎరువులు గాని నిలువ చేయు గోదాములుగా షాపులను ఉపయోగించుకొనరాదు. మాంసము, మద్యము మరియు మత్తు పానీయములు విక్రయించుటకు మరియు బార్లకు నిల్వ చేయుటకు వాడరాదు. అట్లు చేసిన యెడల సదరు షాపులను ఖాళీ చేయించి స్వాధీనము చేసుకొనబడును.
10. తొమ్మిది (9) మాసముల బాడుగ డిపాజిట్టును ఉత్తర్వులు అందిన 7 రోజులలోపుగా కార్యాలయములో చెల్లించవలయును.
11. నగర పాలక సంస్థ షాపు రూపులకు ఏ విధమైన చేర్పులు గాని / మార్పులు గాని చేయవలసిన ఎడల కమీషనరు, నగర పాలక సంస్థ వారి అనుమతి పొందవలయును, అలా జరగనిచో ఏవిధమైన నోటీసు జారీ చేయకనే లీజు రద్దు చేయబడును.
12. కమీషనరు ఆఫ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ GST వారికి చెల్లించవలసిన సర్వీస్ టాక్స్ అదనముగా మొత్తము చెల్లించవలయును.

**గమనిక:-** మిగిలిన వివరముల కొరకు నగర పాలక సంస్థ కార్యాలయము నందు రెవిన్యూ విభాగము నుండి పొందవచ్చును.

**కమీషనరు**
**శ్రీమతి ఎన్.మౌర్య, ఐ.ఏ.ఎస్,**
**నగరపాలక సంస్థ, తిరుపతి.**



## నాయుడుపేట -తిరుపతి సర్వీసు రోడ్డుకు సంబంధిత గ్రామాలు ప్రజలు సహకారం కావాలి

**- ఆర్డీఓ భాను ప్రకాశ్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో నాయుడుపేట తిరుపతి ప్రధాన రహదారికి ఇరువైపులా సర్వీసు రోడ్డుకు సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత గ్రామాల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ రోడ్డుకు అడ్డంగా ఉన్న యజమానులతో చర్చించారు. కాపుగున్నెరి వద్ద చిరంజీవి. యశోదమ్మ ఇల్లు రోడ్డు ప్రక్కనే వుంటే వారు సహకరించాలని వారికి రావలసిన అమౌంట్ ఇప్పిస్తామని తెలిపారు. శ్రీకాళహస్తి జైహింద్ పురం ప్రజలతో మాట్లాడి అవగాహన కల్పించారు. తొట్టంబేడు జనార్ధన్ రావు ప్లాట్స్ కి అమౌంట్ రాలేదంటే ఇప్పిస్తామని తెలిపారు. రేణిగుంటలో రైల్వే ట్రాక్ ప్రక్కనే వున్న ఎస్టి కాలనీ వాసులుతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారున్న ప్లేస్ లో రైల్వే ట్రాక్ వస్తుందని వారికి ఆ స్తలంకి బదులు వేరే దగ్గర స్థలం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు. పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వస్తున్నాయి... ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు
- కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు సద్వినియోగం చేసుకోండి
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** భారీ వర్షాలు వస్తున్నాయి మరో రెండు రోజులపాటు మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిక వర్షాలు నేపథ్యంలో అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లతో అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. వర్షాలను ముందుగానే అంచనా వేస్తూ నగరపాలక సంస్థ అధికారులు నగరంలోని కాలువల్లో పూడికలు చాలావరకు తీయించడం జరిగిందన్నారు. గడిచిన రెండు రోజులుగా నగరపాలక అధికార యంత్రం ఎక్కడికక్కడ చిన్న, పెద్ద కాలువల్లో అడ్డంకులు లేకుండా జేసీబీలతో పనులు చేయిస్తుందన్నారు. గుడిపాల, రూరల్ మండలాల్లో ఇప్పటికే అధికారులు తగు చర్యలు తీసుకుతునట్లుగా తెలిపారు. చిత్తూరు నగరం లోని నీవా నది పరివాహక ప్రాంతాల ప్రజలు, గంగినేని చెరువు మొరవ కాలువ వెంబడి ఉన్న ప్రజలు, లోతట్టు, ఇతర శివారు ప్రాంతాల్లో చెరువుల వద్ద నివాసాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలన్నారు. పాడుపడిన, శిథిలావస్థలోని గృహాల్లో ఉండకుండా ప్రత్యామ్నాయం చూసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్. 9491077356, ల్యాండ్ ఫోన్ నెంబర్ 08572-242777, నగరపాలక సంస్థ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 98499 07885 సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అవసరమైన స్థాయిలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడానికి తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గానికి చెందిన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు కూడా సహాయక చర్యల్లో పాల్గొనాలని కోరారు.

# సమస్యాత్మక గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలి

**- డిఆర్‌డి ఏపిడి శోభన్‌బాబు**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావంతో వరదలు సంభవించే పరిస్థితి సమీపిస్తే లోతట్టు లోతట్టు సమస్యాత్మక గ్రామాలు, తీర ప్రాంతాల్లో ఎటువంటి అసాకర్యాలు, అనర్ధాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తిరుపతి జిల్లా పిడి, తుఫాన్ స్పెషల్ అధికారి శోభన్ బాబు అధికారులకు సూచించారు.ఆయన మండల కార్యాలయంలో అన్ని శాఖల అధికారులను సమన్వయ పరిచే సమావేశంలో తుఫాన్ జాగ్రత్తలపై సూచనలు చేశారు. అంతేకాకుండా లోతట్టు ప్రాంతాలైన పులికాట్ తీర ప్రాంత గ్రామాలు మీ జూరు,వేలికాడు, కారికాడు గ్రామాల్లో మండల అధికార బృందంతో పర్యటించారు.అక్కడ వారికి ఏర్పాటు చేసిన తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో ఏ ఆస్తి ప్రాణ నష్టం, జరగకుండా తగుచర్యలు చేపట్టాలన్నారు.గత ఏడాది సంభవించిన అధిక వర్షాలకు ఆర్ అండ్ బి రోడ్డు తెగి,తాత్కాలికంగా ఎర్ర మట్టితో మరమ్మతులు చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు.

అన్ని శాఖల అధికారులను తుఫాన్ తీరం దాటివరకు అప్రమత్తం చేసి, అవసరమైన సహాయక చర్యలను సంసిద్ధం చేసుకోవాలని వెల్లడించారు. గత ఏడాది అధిక వర్షాలకు రోడ్డు తెగి ఆ గ్రామ ప్రజలు రాకపోకలకు జరిగిన అంతరాయాన్ని అధికారి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్ర మంలో పిడి వెంట మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, మండల తాసిల్దార్ శైల కుమారి,సూపరేండెంట్ రఘురామయ్య, ఎస్సై అజయ్ కుమార్,తుఫాన్ ఇన్చార్జి అధికారి కృష్ణయ్య,కార్యదర్శి మధు,వీఆర్వో అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.





## తుఫాన్‌తో పొంగుతున్న వాగును పరిశీలించిన ఆర్డీవో

**ఎస్‌ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు మంగళవారం సాయంకాలం ఎస్ఆర్ పురం మండలంలో తుఫాన్ ప్రభావంతో మండలంలోని గిడ్డమాకురాజపురం వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు తుఫాన్ పట్ల అధికారులు తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం కొత్తపల్లి మిట్ట నుంచి కలెక్టర్ కు గ్రీవెన్స్ వచ్చిన అర్జీలు హేమాద్రి దారి విషయం, వేదవతి భూ సమస్య అడిగి తెలుసుకున్నారు. అలాగే చిత్తూర్ పుత్తూరు రోడ్డు పాత రోడ్డు ఆక్రమణల పై అక్రమ నిర్మాణాల గురించి విచారించి రెండు రోజుల్లో నివేదికలు పంపాలని తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది ఆదేశించారు.

## ఎమ్మెల్యే సారు భక్తుల మనోభావాలు కాపాడండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం స్థానిక భక్తులు మనోభావాలు కాపాడాలని శివయ్య భక్తులు కోరుతున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నూతన ఈవో స్థానిక భక్తులకు దర్శనం సాయంత్రం ఉదయం మాత్రమే రావాలని ప్రకటించడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం భక్తులు ఈవో నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు దశాబ్దాలు కాలం నుండి శ్రీకాళహస్తీశ్వర స్వామి. అమ్మవార్లు దర్శనం భక్తులకు వీలు పడిన సమయంలో దర్శనం చేసుకునేవారు. నూతన ఈవో నూతనంగా స్థానిక భక్తులను ఆధార్ కార్డులు చూపించి వెళ్లాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈవో ఉదయం 6 గంటలు నుండి 7 గంటలు వరకు. సాయంత్రం7 గంటలు నుండి 8:30 వరకు మధ్య స్వామి అమ్మవార్ల దర్శనానికి అనుమతిస్తామని ఆయన తెలిపారు. దర్శనానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డు తీసుకొని వచ్చి పిఆర్ఓ కార్యాలయంలో తమ పేరు నమోదు చేసుకొని రసీదు తీసుకోవాలి అన్నారు. అలా అనుమతి తీసుకున్న వారికే ప్రధాన ద్వారం కంచి గడప వద్ద సాధారణలో అనుమతిస్తానని ఈవో చంద్రశేఖర్ ఆజాద్ చంద్ర శేఖర్ అజాద్ పేర్కొన్నారు. ఈవో నిర్ణయాలు వలన శ్రీకాళహస్తి నియోజకవర్గం స్థానిక భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పందించి స్థానిక భక్తుల మనోభావాలను కాపాడాలని కోరుతున్నారు. ఈవో అనాలోచిత నిర్ణయాలు వలన స్థానిక భక్తులు మనోభావాలు దెబ్బతింటున్నాయని. తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ రావు ఒక ప్రకటనలో కోరారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తగు నిర్ణయం తీసుకొని ఈవోకి సలహా ఇచ్చి స్థానిక భక్తులుకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షాల సూచనల నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని వాతావరణ శాఖ వెల్లడించిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి సూచించారు. గురువారం సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం పోలీస్ అధికారులు,మున్సిపల్ అధికా రులు, తహశీల్దార్లతో ముందస్తు చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తుపాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాల వల్ల సూళ్లూరుపేట నియోజకవర్గం లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మండల, డివిజన్ స్థాయి అధికారులు మండల కేంద్రాల్లో ఉండి ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. వంతెనల వద్ద నీరు పారే సమయంలో ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. నియోజకవర్గ, డివిజన్ మండల పరిధిలోని పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూళ్లూరుపేట ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8623295345 నెంబర్‌కు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు కూడా ఏదేని విపత్తు జరిగితే ఈ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయిసూచించారు. ఈ సమావేశంలో నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు,నాయుడుపేట సీఐలు సంగమేశ్వరవు,బాబి, ఎస్ఐ బ్రహ్మానాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండండి

## - చెరువులు, కాలువలు పరిశీలించిన కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని



నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించి తనిఖీలు చేపట్టారు. నగర శివారులోని బుడమాల చెరువును కమిషనర్ తనిఖీ చేశారు. చెరువులో ప్రస్తుతం నీటిమట్టం ఎంత ఉంది? నీటిమట్టం పెరిగితే నీరు నివాస ప్రాంతాలకు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు.ప్రధానంగా గతంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు నీరు నిల్వ చేరిన లోతట్టు ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య, ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్న, పెద్ద కాలువల్లో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమాచారం అందివ్వాలన్నారు. నీవానది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర సమయాల్లో నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు 9849907885 సమాచారం ఇవ్వాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

# కోతలకు గురవుతున్న పూడి, పెన్నలపాడు రహదారి

**తొట్టంబేడు మేజర్‌న్యూస్ :** మండలంలోని శ్రీకాళహస్తి నుండి పూడి పెన్నలపాడుకు వెళ్ళే ఆర్ అండ్‌బి రోడ్డు వర్షాకాలం కోతకు గురవుతోంది. ఇటుక బట్టీలు వ్యాపారస్తులు స్వలాభం కోసం పచ్చని పంట పొలాలు నుంచి సుమారు 10 అడుగులు లోతు మేర అక్రమంగా మట్టిని తరలించడం వలన వర్షాకాలం రోడ్డుకు ఇరువైపులా కోతకు గురవుతూ ఉన్నది. ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు వార్తా పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఎస్వీయూలో వివిధ కోర్సులకు

# ప్రత్యేక ఫీజు.. సీట్లకు అడ్మిషన్లు...

**తిరుపతి ఎడ్యుకేషన్. మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ ఎం.టెక్, (కెమికల్, సివిల్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, కమ్యూనికేషన్స్, మెకానికల్ ఇంజనీరింగ్), ఫార్మసీ కళాశాలలోఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ కోర్సులలో ప్రత్యేక ఫీజు, సీట్లకు అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య యం. భూపతినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పై సీట్లు చేరదలిచిన విద్యార్థులు ఈనెల 21 వరకు అప్లై చేసుకోవచ్చు అని, అప్లై చేసుకున్న అభ్యర్థులకు అడ్మిషన్ తేదీ ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కేటగిరి కింద ఎం.టెక్. లో చేరదానికి గేట్ -2024 మొదటి ప్రాధాన్యత, ఏ.పి. పి.జి ఈసెట్ -2024 రెండవ ప్రాధాన్యత, కేవలం బి.టెక్ వారికి చివరి ప్రాధాన్యత అడ్మిషన్లలో ఇస్తామన్నారు. అలాగే ఎం.ఫార్మసీ కోర్సులో చేరదానికి జీ ఫ్యాట్ 2024 వారికి మొదటి ప్రాధాన్యత, ఏ.పి. పి.జి.ఈసెట్ -2024 రాసిన వారికి రెండవ ప్రాధాన్యత, కేవలం బి. ఫార్మసీ ఉన్నవారికి చివరి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అదే విధంగా బి. ఫార్మసీలో చేరదానికి ఇ.ఏ.పి.సెట్ -2024 రాసిన వారికి మొదటి ప్రాధాన్యత, కేవలం ఇంటర్మీడియట్ (యం.పి.సి, బై.పి.సి) చదివిన వారికి చివరి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఎం.టెక్. కోర్సుకు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 1,42,980 రూపాయిలు, ఎం. ఫార్మసీ కోర్సుకు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 1,53,940 రూపాయిలు, బి. ఫార్మసీ కోర్సుకు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 81,000 రూపాయిలు చెల్లించవలసి ఉంటుందని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు ఎస్ వి యూనివర్సిటీ వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ డి.ఓ.ఏ చేపడుతుందని తెలిపారు.

# తుఫాన్ ప్రభావం ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన సంక్రమం గాబలపడుతోంది. ఇది బంగాళా ఖాతంలో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా బలపడతుందని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల పాటు ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిస్తాయని వెల్లడించింది. ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది హెచ్చరికలు జారీ చేశారు. అల్పపీడన ప్రభావంపై మంగళవారం గూడూరు డివిజన్ లోని పలు ప్రాంతాలను దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా సైక్లోన్ నోడల్ ఆఫీసర్ కె.ఆదిశేషయ్య తుఫాన్ ముందస్తు చర్యలు చేపట్టి సహాయ కార్యక్రమాలను పరిశీలించారు. గూడూరు డివిజన్ ఆఫీస్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్ర రెడ్డితో గూడూరు డివిజన్ లో తీసుకుంటున్న ముందస్తు చర్యలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి.జి.ఎం మాట్లాడుతూ గూడూరు డివిజన్ లో సైక్లోన్ ముందస్తు చర్యలు అన్ని చెప్పట్టి ఉన్నారని ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పోల్స్ ముందుగానే సెక్షన్ ఆఫీస్‌ల్లో ఉంచుకోవాలని తెలిపారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ ఉంచుకోవాలని కమ్యూనికేషన్ చాల ముఖ్యమని తెలిపారు.వినియోగదారులు ఏ



సమస్య వచ్చిన వెంటనే కంట్రోల్ రూమ్స్‌కు గాని, టోల్ ఫ్రీ నంబర్స్ 1912 కు గాని 18004251553 3కు కానీ, వాట్సప్ నెంబర్ 9133331912 కు తెలుపవచ్చని తెలిపారు. సైక్లోన్స్ సంభవించినప్పుడు మన సంస్థ అవసరం ఎక్కువగా ఉంటుందని కాబట్టి ప్రతి ఉద్యోగి హెడ్ క్వార్టర్స్ లోనే ఉండి వెంటనే విద్యుత్ ను పునరుద్ధరణ చేయవలసి ఉంటుంది అని తెలిపారు.టీమ్స్ ఎక్కువగా ఏర్పాటు చేసుకోవాలని మ్యాన్ పవర్ ఎక్కువగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో గూడూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్ర రెడ్డి, గూడూరు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, కోట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. చిన్నయ్య, మనుబోలు అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్, చిల్లకూరు అసిస్టెంట్ ఇంజనీర్ శేషాద్రి, పొలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రైవేట్ మద్యం దుకాణాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి డివిజన్ ఎక్సైజ్ శాఖ పరిధిలో బుధవారం నుండి ప్రైవేట్ మద్యం షాపులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో మద్యం ప్రియులు ముందుకు రాబోతున్నాయి. శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తి రూరల్. ఏర్పేడు. తొట్టంబేడు. బుచ్చినాయుడు కండ్రిగ. కే వి బి పురం మండలాలలో అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సంబంధిత వ్యక్తుల చేత టెండర్ వేయించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ మద్యం దుకాణాలు మంగళవారంతో మూతపడనున్నాయి. బుధవారం నుండి ప్రైవేట్ వైన్ షాపులు తెరుచుకోనున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఎక్సైజ్ పాలసీలో భాగంగా మొత్తం 3,396 మద్యం దుకాణాలకు టెండర్లను ఆహ్వానించారు. లాటరీ పద్ధతి ద్వారా నిన్న మద్యం దుకాణాలను కేటాయించారు. మద్యం దుకాణాలను సొంతం చేసుకున్నవారు రేపటి నుంచి షాపులను తెరుచుకోవచ్చు. బుధవారం ఉదయం 10 గంటలకు కొత్త వైన్స్ తెరుచుకోనున్నాయి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్స్ తెరిచి ఉంటాయి. మద్యం షాపులు కోసం ఏపీ నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా ఆన్ లైన్లో దరఖాస్తులు వచ్చాయి. అమెరికాతో పాటు మరి కొన్ని దేశాల నుంచి కూడా అప్లికేషన్లను వేశారు. శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ పరిధిలో 30 షాపులు ప్రైవేటు టెండర్ దార్లు దక్కించుకోవడం జరిగింది. ఈ ప్రైవేట్ టెండర్ దార్లు బుధవారం నుండి ఎక్సైజ్ శాఖ నిర్దేశించిన ప్రాంతాలలో షాపులు ఏర్పాటు చేసుకుని విచ్చలవిడిగా మద్యం వ్యాపారం కొనసాగించబోతున్నారు.





# ప్రమాదకరమైన మలుపు... పట్టించుకోండి సారు..

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం బసవరాజు కండ్రిగ గ్రామసమీపంలో మరిమాను మిట్ట ప్రమాదకరమైన మలుపు ఉంది. గతంలో ఎంతోమంది ఈ మలుపులో ప్రాణాలు కోల్పోయారు. చిత్తూరు-మదనపల్లి నేషనల్ హైవే 42 రోడ్డు లోని ఈ మలుపుకు ఇరువైపులా చెట్లు, కంప మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో గతంలో చాలా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. సమీపంలోకి వచ్చి చూస్తే కానీ ఎదురుగా వచ్చే వాహనాలు కానీ ఇటువైపు నుండి వెళ్లే వాహనాలు కనపడని పరిస్థితి ఉంది. అక్కడ వున్న మలుపులో విపరీతమైన చెట్లు మొలిచిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది.కావున సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల కోరుతున్నారు.

## తీరప్రాంతాలను సందర్శించిన ఆర్డీఓ, ఎస్సై



**తడ, మేజర్‌న్యూస్:** తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, తడ ఎస్సై కే కొండప్ప నాయుడు సముద్ర తీర ప్రాంతాలను మంగళవారం సందర్శించారు. బీముల వారి పాలెం పడవలో రేవును సందర్శించి అక్కడనుండి పడవలో ఇరకం దీవి గ్రామానికి వెళ్లి అక్కడ ప్రజలకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తడ తహసీల్దార్, వీఆర్వోలు, సంబంధిత అధికారులు వున్నారు.

## హరి ప్రియకు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్శిటీ విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని సి.హరి ప్రియకు డాక్టరేట్ ప్రదానం చేశారు. విద్యార్థి ఆ విభాగం ఆచార్యులు సునీత బాయ్ మార్గదర్శకత్వంలో "ఏ స్టడీ అఫ్ క్రిటికల్ థింకింగ్, ఎమోషనల్ ఇంటలిజెన్స్ అండ్ దేఇర్ ఎఫెక్ట్ ఆన్ అకాడమిక్ అచీవ్మెంట్ ఇన్ సైన్స్ అఫ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్"అనే అంశం పై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు గాను ఆమెకు డాక్టరేట్ లభించిందని వర్శిటీ డీన్ అఫ్ ఎక్సమినేషన్స్ ఆచార్య జీవన జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## చల్లా బాబును కలిసిన చింతపండు వ్యాపారులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పుంగునూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా బాబును పట్టణంలోనిచింతపండు వ్యాపారులు కమిటీ సభ్యులుమర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ తమ సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సామాజికవేత్త సయ్యద్ సుహేల్ బాషా, సద్దాం హుస్సేన్, చాంద్ బాషా, అఫ్సర్‌బాషా ఇంతు, హాఫీజ్, అఫ్జల్, షరీఫ్ అషఫాకులు నూర్‌బాషా జాగీర్, మున్నా, మస్తాన్ మొదలియార్, అబ్దుల్, నయాజ్ పాల్గొన్నారు.



## తాగునీటికి తప్పని తిప్పలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా తాగునీటికి తిప్పలు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఏర్పడడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురైనట్లు వారు తెలిపారు. అధికారులకు సమాచారం అందించినప్పటికీ స్పందన లేదని వారన్నారు. అధికారులు స్పందించి గ్రామ ప్రజలకు తాగునీటిన అందించాలని కోరారు.

## భారీవర్షాలు పట్ల ప్రజలకు అవగాహన



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని విన్నమాల గ్రామ సచివాలయం పరిధిలో ఉండే పెరికిలింపాటి కండ్రిగ, కమ్మవారి పాలెం గ్రామాలలోని ప్రజలకు తేది 14-10-2024 నుండి 17-10-2024 వరకు భారీ నుండి అతిభారీ వర్షాలు, ఈదురు గాలులు సంబవించే ప్రమాద హెచ్చరికలు వాతావరణ శాఖ వారిచ్చిన సూచనలు మేరకు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ప్రాణ హాని, ఆస్థి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని, త్రీవ్రమైన వర్షం వల్ల ఇబ్బందులు ఎదురైతే వెంటనే సమాచారం అందించేలా సచివాలయం సిబ్బంది నీ ఏర్పాటు చేశామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు ప్రజలకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్ల రాజగోపాల్ రెడ్డి, బల్లి ముత్యాలయ్య, సైక్లోన్ స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ శ్రీనివాస రావు, పంచాయతీ సెక్రటరీ గోవిందయ్య, సచివాలయం సిబ్బంది పరమశివయ్య, సాయికుమార్, సందీప్, జ్యోతి,సాయి వాణిశ్రీ, చెంచు లక్ష్మి, మబ్జాన్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో వ్యక్తి అరెస్ట్

ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్: ఎస్ఆర్ పురం మండలం ఏయం పురం ఆది ఆంధ్ర వాడికి చెందిన కుమారి అనే మహిళ తన కుమార్తె మైనర్ బాలిక కిడ్నాప్ గురైందని సెప్టెంబర్ నెల 06 వ తేది ఎస్. ఆర్. పురం పోలీసులకు ఫిర్యాదు చేసిందని, ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ పురం పోలీస్ వారు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు తదుపరి మిస్సింగ్ బాలికను కనుగొని బాలికను విచారించగా పాకాల మండలానికి చెందిన దూరపు బంధువు కోటి అతని తల్లిదండ్రులు తన ను బలవంతంగా తీసుకెళ్లి సుబ్రమణ్య స్వామి ఆలయంలో వివాహం జరిపించినట్లు బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్వేటి నగరం సిఐ హనుమంతప్ప మంగళవారం ఉదయం కొత్తపల్లి మిట్ట క్రాస్ లో కోటి ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాల్య వివాహాలు జరిపించిన, ప్రోత్సహించిన, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్ సిబ్బంది పాల్గొన్నారు.



# జోరుగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

- పంచాయతీ గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యం
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు(రాము)
- గత ప్రభుత్వం కంటే అతి తక్కువ సమయంలోనే అభివృద్ధికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం
- మండల పార్టీ అధ్యక్షులు ఎ.యం రంగనాథ్




**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలం, కొంగాటం పంచాయితీ, కనమనాయన పల్లి గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు(రాము), మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్ సీసీ రోడ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయితీ గ్రామ ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వం అని రామచంద్ర నాయుడు పేర్కొన్నారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గ నిర్దేశంతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి బాటలు పడుతున్నాయని. వి కోట మండలానికి ఏడుకోట్లు నిధులు మంజూరు కావడం. ఇప్పటికే రెండు కోట్ల వరకు సిసి రోడ్ల పనులు పూర్తి అవ్వడం. ఇంకా మిగిలిన నిధులతో అన్ని గ్రామాలలో త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, మండల నాయకులు రాంబాబు, విశ్వనాథ్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, సోమశేఖర్, ఈశ్వర్ గౌడ్, డి ఎన్ కుమార్, తెలుగుదేశం కార్యకర్తలు, ఎంపీడీవో శ్రీనివాసుల రెడ్డి, ఏపీవో అశోక్ రెడ్డి, ఏఈపిఆర్ శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వర్షాలలో రైతులు పొలాల్లో పలు జాగ్రత్తలు పాటించాలి
- మండల వ్యవసాయ అధికారి నాగరాజు

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** వాతావరణ శాఖ వారి తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు, సత్వర చర్యల



గురించి,వాటిని పాటించాలని రైతాంగానికి గుడుపల్లి మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ముఖ్యంగా వరి పంట గింజ గట్టిబడి కోతకు సిద్ధముగా వున్న వరిలో సత్వరమే కంబైన్డ్ హార్వెస్టర్ ఉపయోగించి, వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతములో వర్షమునకు తడవకుండా ఆర బెట్టుకోవడం, తగినన్ని టార్పలిన్, పాలిథిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం, తుఫాను వెలిసిన తరువాత ఆ ధాన్యమును ఆరబెట్టుకునే విధముగా చేయవలసి వుంటుంది. వరి పంట కోసి పనలు చేనులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి గూడు,కుప్పలు పోసి పంటను వర్షములు నుండి తడవకుండా చూడటం, తడిసిన వాటికి మొలకలు రాకుండా 5% ఉప్పు ద్రావణం పిచికారీ చేయ వలసినదిగా తెలుపడమైనది. అలాగే అవసరమైతే వరి మరియు రాగి పంటలు పడిపోకుండా వాటిని దుబ్బులుగా కట్టుకోవాల్సిందిగా తెలిపారు, అదే విధముగామిగతా పంటలు అయినటువంటి,ఉలవలు, రాగి,సామ, మేత పంటలు ,మల్బరి, మిరప, ఇతర కూరగాయల పంటల చేనులలో వర్షపు నీరు నిలవ కుండా, వర్షపు నీరు వేగముగా, సులభముగా కొట్టుకు పోయే విధముగా చేల గట్లలో ఎక్కువ సంఖ్య లో వాలుకూ నిలువుగా చిన్న కాలువలు చేసుకోవాలని తెలిపారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తుంది

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కొమ్మనేటూరు, కందలి గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, గూడూరు వి. రమేష్ మాట్లాడుతూ రబీ పంటల సాగు యొక్క యాక్షన్ ప్లాన్ తెలిపారు. ఈ రబీ 2024-25కి సంబంధించి రైతు సేవా కేంద్రాల వారీగా విత్తనాల ఆవశ్యకత ను పంపించడం జరిగింది. విత్తనాల వచ్చిన వెంటనే బయోమెట్రిక్ పద్ధతిలో రైతులకు సరఫరా చేస్తారని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం తో తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి , ఎక్కువ నికర ఆదాయం పెంపొందించుకోవాలని తెలియజేశారు. అలాగే ద్రవ జీవామృతాలతో తయారీ విధానాని, వాటి ఉపయోగాలను రైతులకు తెలిపారు. పశు వైద్య అధికారి డా: ప్రభాకర్ మాట్లాడుతూ పశు భీమా యొక్క మార్గ దర్శకాలు, ఉపయోగాలు, ఎంజీఎంఎన్,. ఆర్‌జీఎస్ పథకం ద్వారా మినీ గోకులాల నిర్మాణం గురించి తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి కార్తీక్, ఉద్యాన శాఖలో అమలవుతున్న వివిధ రకాల పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , కొమ్మనేటూరు , కందలి గ్రామ నాయకులు , వ్యవసాయ సహాయకులు కె. ప్రసన్న , ఎ. హెచ్. ఎ. కస్తూరయ్య , ప్రకృతి వ్యవసాయ గూడూరు డివిజన్ యన్ . ఫ్.యం.టి తిరుమల , గూడూరు మండలం ఇంచార్జి యస్. పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.




## వృద్ధాశ్రయరాలో అన్నదానం



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ అత్తి మంజరి గోపాల్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని నిర్వహిస్తున్న ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం లో వృద్ధులు, కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గోపాల్ కుటుంబ సభ్యుల నడుమ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గూడూరు పట్టణానికి చెందిన అత్తి మంజరి గోపాల్ వారి భార్య మల్లేశ్వరి ఇద్దరి సహాయ సహకారాలతో ఈరోజు మంగళవారం నా అక్కడ ఉన్నటువంటివృద్ధులకుఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోపాల్ మాట్లాడుతూ సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఇ చిన్న సహాయంగా మానవత్వంతో ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధ ఆశ్రమంలో ఉన్నటు వంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని.దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని. ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి నిరుపేదలకు సేవలు అందించాలని గోపాల్ కోరారు.ఈ కార్యక్రమంలో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు,సెక్రటరీ పెరిమిటి చెంచయ్య, జాయింట్ సెక్రెటరీ అత్తి మంజరి గోపాల్ వారి భార్య మల్లేశ్వరి, వారి అల్లుడు పర్వతాల రమేష్,కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సురేంద్రబాబు, ఎస్. కె రఫీ ఓం సాయిరాం చారిటీస్ నిర్వాహరాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగలో సిసి రోడ్లకు భూమి పూజ



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా ఉన్న మట్టి రోడ్లకు మహర్దశ వచ్చింది. నూతన ప్రభుత్వం అభివృద్ధి పథకాల వైపు అడుగులు వేస్తోంది.ఈ దిశగా దొరవారిసత్రం మండల పరిధిలో కొత్తపల్లి, కల్లూరు, నెల్లూరుపల్లి, గ్రామాల్లో మంగళవారం పల్లె పండు గలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కల్లూరు పది లక్షలు, కొత్తపల్లి 8లక్షలు,నెల్లూరు పల్లి 5 లక్షలు మంజూరైన నిధులు సీసీ రోడ్ల నిర్మాణాలకు అధికారులు,నాయకులు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్, మండలఏ ఈ,కార్యదర్శి,స్థానిక పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి ఇట్టగుంట రత్నయ్య సర్పంచలు పురుషోత్తం, నాగూరయ్య, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కిషోర్ నాయుడు,రవీంద్ర నాయుడు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చింతకాని వెంకటరమణయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 18న మండల సర్వసభ సమావేశం

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఈనెల 18వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు.ఎంపీపీ రెడ్డప్ప అధ్యక్షతన సాధారణ సర్వసభ సమావేశాన్ని పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి అందరు ఎంపిటిసిలు, సర్పంచులు,మండల స్థాయి అధికారులు ఈ సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## అన్నదానం మహాభాగ్యం: ప్రతాప్ స్వామీజీ



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** పెరటాసి మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కొరకు తిరుమలకి కాలినడకన తమిళనాడు రాష్ట్రం చెన్నై నుండి వచ్చే భక్తులకి పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఆశీస్సులతో ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుచనూరులో వున్న కె.ఎస్ఆర్ కల్యాణ మండపంలో ఈరోజు భోజనం, రాత్రికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** నిస్వార్థంగా భారత దేశ ప్రగతి ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని మన మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం చివరి శ్వాస విడిచే వరకు భారత దేశం ప్రతిష్ట కోసం పనిచేశారని మాజీ షార్ డైరెక్టర్ నారాయణ గుర్తు చేశారు. అనంతరం ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకొని స్థానిక సూళ్లూరుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ముందుగా నారాయణతో పాటు పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం విగ్రహం ముందు పుష్పాలు వేసి అబ్దుల్ కలాం అమర హై అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భముగా మాజీ షార్ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ అబ్దుల్ కలాంతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేశారు. ఆయన ఒక మిసైల్ మాన్ గా ఆయన దేశానికి చేసిన మేలు గురించి తెలియజేసారు. సంఘసేవకుడు ఉస్మాన్ బాషా అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి,వీరయ్య, ఐతా శ్రీధర్ ,తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి, హరినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బంగారమ్మ ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కలాం జయంతి వేడుకలు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణ డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాలలో అత్యంత అద్భుతంగా డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, మయూరి శ్యామ్ యాదవ్, విద్యార్థులచే భారతరత్న భారత దేశ క్షిపణి పితామహుడి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం 93 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హను మంతరావు మాట్లాడుతూ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం భారత దేశానికి గొప్ప శాస్త్రవేత్త అన్నారు. అనంతరం మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్ఫూర్తిదాయకుడైన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తాల్లో వెలుగు నింపిన గొప్ప మహోన్నత వ్యక్తి కి ఘన నివాళులర్పిస్తున్న అలాగే విద్యార్థులు మరొక విషయం గుర్తుంచుకోవాలి ఈ మధ్యకాలంలో జరుగుతున్న ఆడ బిడ్డలపై అత్యాచారాలు మీకు తెలియనిది కాదు దయచేసి మీరు ధైర్యంగా ఉండి సమస్యను ఎదుర్కోవాలి. మీ కృషి పట్టుదలతో మీ ఉపాధ్యాయుల, మీ తల్లిదండ్రుల గౌరవాన్ని మీరు నిలబెట్టాలని మనసారా కోరుకుంటున్నాను అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు లెక్చరర్ సునీత, మరియు కళాశాల విద్యార్థులు కళాశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం ఔదార్యం

**- వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు 86 వేల వంద రూపాయలు విరాళం**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు డిడిని అందజేసిన జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం మంగళవారం జిల్లా సచివాలయం లోని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని కలిసి జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం తరపున వరద బాధితుల సహాయార్థము సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ 86 వేల వంద రూపాయల డి డి ని జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు, చిత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్‌కి అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు బి.అరుణ కుమార్, ప్రధాన కార్యదర్శి రవీంద్రారెడ్డి, కోశాధికారి హేమాద్రి, రాష్ట్ర కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేటి యువతకు కలాం ఆదర్శం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నిరుపేద స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయి వరకు ఎదిగిన అబ్దుల్ కలాం యువతకు ఆదర్శమని బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని మంగళవారం కొత్తపల్లి కళాక్షేత్రంలో ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశాన్ని అగ్రస్థానంలో నిలిపారన్నారు. పేద కుటుంబంలో పుట్టిన అబ్దుల్ కలాం ఉన్నత చదువులను అభ్యసించి సైంటిస్ట్‌గా తన జీవితాన్ని భారతదేశానికి అంకితం చేశారని కొనియాడారు. కలాం సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం రాష్ట్రపతిగా అవకాశం కల్పించిందని, భారత రాష్ట్రపతిగా ఆయన తనదైన ముద్ర వేసి ఎందరికో ఆదర్శప్రాయాలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవి ప్రసాద్, కొత్తపల్లి మునిరత్నం, కొండే చెంగారెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, రెడ్డప్ప నాయుడు, మురళి, శ్రీనాథ్ రెడ్డి, చంగల్ రాయలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో ఎన్ఎస్ఎస్ విభాగం అద్వర్యంతో 'భారతదేశ క్షిపణి పితామహుడు, భారత రత్న డా ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి' ని అక్టోబర్ 15 న ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ .సుధాకరబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని, సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని 'మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప ప్రజ్ఞాశాలి అని రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవిలోనూ ఆయన నిరాండబరమైన జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శనీయంగా నిలిచారని తెలిపారు.కళాశాల వైస్ -ప్రిన్సిపాల్ డా.%ూ% భాస్కరన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ' మీరు మీ భవిష్యత్తును మార్చలేరు, కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు. కాబట్టి.. మీ అలవాట్లు.. మీ భవిష్యత్తును మారుస్తాయి అనే అబ్దుల్ కలాం మాటలను గుర్తుకు తెచ్చారు. ఈ కార్య క్రమములో ఆర్అండ్‌డి మరియుఇసిఇ విభాగాధిపతి డా.జి.ఎన్ .కోదండరామయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్, జె.మాధవన్, ఎం. గంగాధరన్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పీఆర్ ఓ ప్రవీణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ వాలింటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అసోసియేషన్ ఆర్థిక సాయం



**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం చిత్తూరు జిల్లా విశ్రాంత పోలీసు అసోసియేషన్ 35 వేల రూపాయల ఆర్థిక సాయం అందించింది. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందులును కలసి తమ వంతు సాయంగా వరద బాదితులకు 35 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలుకు విశ్రాంత పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు మురళి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలపై విశ్రాంత పోలీసు అసోసియేషన్ చూపించిన సేవాభావం అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని, ఉద్యోగంలో ఉన్నప్పుడే కాదు రిటైర్ అయిన తరువాత కూడా ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించిన విశ్రాంత పోలీసు అసోసియేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్స్పెక్టర్ ఫ్రెడిక్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్యపై అధికారుల విచారణ



**దక్కిలి మేజర్‌న్యూస్:** మండలంలోని దందవోలు గ్రామానికి చెందిన ఏకోలు చెంచు లక్ష్మీ ఆత్మహత్యకు దారితీసిన పరిస్థి తులను మంగళవారం నెల్లూరు జిల్లా ఐటీడీఏ పీవో పరిమల, తిరుపతి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సూర్యనారాయణ, దక్కిలి తహసిల్దార్ శ్రీనివాసులు మంగళవారం గ్రావంలో విచారించారు. మృతురాలు గిరిజన కుటుం బానికి చెందిన మహిళకావంతో ఆమెకు ఆర్థిక సాయం అందిం చేందుకు గాను జిల్లా సంక్షేమ శాఖకు చెందిన అధికారులు దంద వోలు గ్రామంలో మృతురాలకు చెందిన కుటుంబ సభ్యులతో మాట్లా డారు. ఈ సందర్భంగా తహిసిల్దార్ శ్రీనివా నసులు మీడియాతో మాట్లాడుతూ చెంచులక్ష్మి కుటుంబానికి రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందించేందుకు విచారణ చేసి బందువుల నుంచి స్టేట్మెంటు రికార్డు చేసినట్లు వివరించారు. గిరిజన కుటుంబాన్ని ఆదుకొనేందుకు తిరుపతి జిల్లా అధికారులు కూడా సాయం చేసేందుకు కృషి చే వస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసీ పెంచలయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షులు తలపల చెం చుమల్లికార్జన రావు, మహిళా ఉపాధ్యక్షులు రాలు చెంబెటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇండ్ల మల్లికార్జన, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రా ష్ట్ర రాష్ట్ర కార్యదర్శి తలారి నాగరాజు, నవజీవన్ ఆర్గనైజింగ్ సభ్యుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17న పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 17న పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

# తుఫాన్ వల్ల ప్రజలకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశాం

## నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావంతో నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని, అందరూ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలకు ప్రత్యామ్నాయంగా చేసిన ఏర్పాట్లు గురించి మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య విలేఖరుల సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులు తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మురుగునీటి కాలువలు పొంగి పొర్లకుండా ఎక్కడిక్కడ చెత్త తొలగిస్తున్నామన్నారు. డ్రైనేజీ, కాలువలు పొంగినా, వర్షాల వలన ఎటువంటి ఇబ్బందులు ఉన్న హెల్ప్‌లైన్ 0877 2256766 కి పిర్యాదు చేయచ్చునన్నారు. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడైనా కాలనీల్లో, ఇండ్లలో నీరు ఎక్కువగా చేరితే పంపింగ్ చేయడానికి మోటార్లతో సిద్ధంగా ఉన్నామన్నారు. మ్యాన్ హెూల్స్ ఉన్న దగ్గర తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ప్రజలకు అంటురోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టిన వెంటనే బ్లీచింగ్ చేస్తామన్నారు. తాగునీటి శుభ్రత విషయంలో చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్, నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారు తమకు సమాచారం అందిస్తే పునరావాస కేంద్రాలకు తరలిస్తామన్నారు. చెట్లు పడిపోయే స్థితిలో ఉన్నా తమకు సమాచారం అందించాలన్నారు. కాలువలు, డ్రైనేజ్‌లపై అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ఎక్కువగా నీరు రోడ్లపైకి వస్తున్నాయని ఇటువంటి నిర్మాణాల తొలగింపుకు చర్యలు చేపడతామని, నీరుఎక్కడైనా ఆగినా వాటిలో దోమలు లార్వా వృద్ధి చెందకుండా చేసేందుకు ఆయిల్ బాల్స్ సిద్ధం చేశామని దోమలు నివారణకు అన్ని వార్డుల్లో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ఎటువంటి కఠిన పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సాయం అందించేందుకు 30 మందితో కూడిన ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉన్నారని తెలిపారు.



### నగరపాలక పరిధిలో పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

తుఫాన్ నేపథ్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ప్రజలను కోరారు. నగరంలోని 17 ప్రాంతాల్లో ఈ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### పునరావాస కేంద్రాలు...

1.పోస్టల్ కాలనీలోని పార్వతీ పురం, నగరపాలక సంస్థ పాఠశాల, 2. మంగళం తుడా క్వార్టర్స్ వద్ద గల ఎం.పి.పి స్కూల్, 3. కొత్తపల్లి, ప్రైమరీ స్కూల్, 4. కోరమేనుగుంట రాజీవ్‌గాంధీ స్కూల్, 5.ఆర్.ఎస్. ఇంగ్లీష్‌మీడియం స్కూల్, 6.మధురానగర్‌లోని ఎం.సి.యు.పి.స్కూల్, 7.మధురానగర్‌లోని ప్రియ దర్శిని ఇంగ్లీష్ మీడియంస్కూల్, 8.సంజయ్‌గాంధీ కాలనీలోని ఎం.యు.పిస్కూల్, 9. సత్యనారాయణపురం లోని జడ్పీస్కూల్, 10.కెనడినగర్‌లోని డి.అడిక్షన్ సెంటర్. 11.ఎర్రమిట్టలోని రత్నం, చైతన్యస్కూల్, 12. సింగాలగుంట మునిసిపల్ స్కూల్. 13.ఉప్పంగి హరిజన వాడ మునిసిపల్ స్కూల్, 14.యశోదా నగర్‌లోని లిటిల్ ఎంజిల్ స్కూల్, 15.బైరాగి పట్టెడలోని రామానాయుడు స్కూల్, 16.ఎల్.బి.నగర్‌లోని కేశవరెడ్డి స్కూల్, 17.వేశాలమ్మ గుడి వీధిలోని ఇందిరా నగర్ స్కూల్. పైన తెలిపిన అన్ని కేంద్రాలకు ఇన్చార్జి అధికారులను నియమించామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడ్డా హెల్ప్‌లైన్ నంబర్ 0877 - 2256766ను సంప్రదించాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు.

# గంజాయి విక్రేతల అరెస్టు... 25 కేజీల గంజాయి స్వాధీనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో గంజాయి విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. కుప్పంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 25 కేజీల గంజాయిను స్వాధీనం చేసుకొన్నట్లు మంగళవారం విలేకరుల సమావేశంలో పోలీసులు వివరాలను వెల్లడించారు. ఆ వివరాలు ఇలా 89 పెద్దురుకు చెందిన ధనరాజ్, అంజప్ప గుండిశెట్టిపల్లికి చెందిన లోకేష్, అదికేశవలను పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు. కుప్పం సబ్ డివిజన్‌లో యువత ఎవరు కూడా గంజాయి జోలికి పోకుండా నిఘా పెట్టడం జరిగిందన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమా చారాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ సీఐ, రాళ్ళ బుదుగురు, గుడుపల్లి ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# చిత్తూరు జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈగా ఇస్మాయిల్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉదయం ఆయన స్థానిక గిరింపేటలోని ఏపీఎస్పీడీసీఎల్ చిత్తూరు రూరల్ ఈఈ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చిత్తూరు అర్బన్, రూరల్ విభాగాల ఈఈలు మునిచంద్ర, సురేష్ కుమార్, స్టోర్స్ ఏడీఈ బాలాజీలు నూతన ఎస్ఈకి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ బకాయిల వసూళ్లపై తలెత్తుతున్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అదే క్రమంలో విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడం, అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేలా ఆపరేషన్ విభాగాన్ని పటిష్టం చేస్తామని ఎస్ఈ స్పష్టం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో ఏఈలు వివేకానందరెడ్డి, మోహన్ రావు, బాలగున్నయ్య, చిత్తూరు రూరల్ ఈఈ కార్యాలయ జేఏఓ రవిచంద్రతోపాటు పలువురు ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు, ట్రాన్స్కో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# చంద్రబాబుతోనే మహిళల అభివృద్ధి : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర మహిళల అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం గుడిపల్లి మండల పరిధిలోని కమ్మగుట్టపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించిన నిధుల కంటే కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి మూడు రెట్ల నిధులు కేటాయించారన్నారు. గ్రామాలు దేశానికి పట్టు కోమ్మలని అలాంటి గ్రామాలను ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గానికి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కాకుంటే కుప్పం అభివృద్ధి చెందేదా అని స్థానిక మహిళలను ప్రశ్నించారు. కుప్పం ప్రాంతంలో చదువుకొని పక్క రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో కుప్పంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామనిహామీ ఇచ్చారు. రెండు వేల ఎకరాలలో పారిశ్రామికహబ్‌ను ఏర్పాటు చేసి ప్రతిఒక్కరి ఆదాయం పెంచే విధంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు. అనంతరం నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు టీఎం బాబు నాయుడు, జనసేన సమన్వయకర్త డాక్టర్ బి.వి నరేష్, స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

చంద్రగిరి నియోజకవర్గం :
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

వెంకటగిరి నియోజకవర్గం :
1. బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116


ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## విద్యార్థి పై దాడి కేసులో తొమ్మిది మందిపై కేసు నమోదు



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** దేవేంద్ర అనే యువకుడు పై తిలక్ నగర్. ఇంద్ర నగర్ ప్రాంతానికి చెందిన 9 మంది యువకులు రెండు రోజుల క్రితం దాడి చేయడం జరిగింది. మంగళవారం దేవేంద్ర ఫిర్యాదు మేరకు గూడూరు రెండో పట్టణ రెండు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గూడూరు డిఎస్పి రమణ కుమార్ విలేకరుల సమావేశా ఏర్పాటు చేశారు. దేవేంద్ర దాడి కేసులో అందరూ చిన్నారులు కావడంతో. భవిష్యత్తులో పునరావత్తులు కాకూడదని డిఎస్పి పేర్కొన్నారు.

## పద్మ సరస్సు చెరువు పరిశీలించిన ఎంపీడీఓ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్ :** తుఫాను కారణంగా కార్వేటినగరం ఎంపీడీవో చంద్రమౌళి చాకలి వానిగుంట, పద్మ సరస్సు గిరిజన కాలనీ లను నివసిస్తున్న ప్రజలను నివసిస్తున్న పూరి గుడిసెలు మట్టీ గోడలు ఇళ్ళల్లో ఉంటున్న వారికి తుఫాను ప్రభావం గురించి వివరించారు. గుడిసెల్లో ఉన్న వారిని సమీప స్కూళ్ళలో పునరావాసం ఏర్పాటు చేశారు. అనంతరం పద్మ సరస్సు చెరువును తూమును చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి పారిశుద్ధ మౌలిక వసతులపై సర్పంచులు వార్డుసభులకు శిక్షణ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు పంచాయతీ అభివృద్ధి పారిశుధ్యం మౌలిక వసతులపైరెండ రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రమౌళి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి , పారిశుద్ధ్యము మరియు మౌళిక వసతులు గురించి రిఫ్రెషర్ వారికి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమము నందు ఈఓ యు పి ఆర్ డి ఇంచార్జి జి.నాగరత్నమ్మ, పంచాయతి కార్యదర్శులు గోపి, జయ ప్రకాష్ లు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల హెచ్చరిక

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** వచ్చే 48 గంటల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో విద్యుత్ పట్ల ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఏ డి ఈ చంద్రబాబు, ఏఈ రామ్మూర్తి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బంగాల్లో ఖాతంలో ఏర్పడిన తీవ్ర అలిపివేయడం ప్రభావంతో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించారు. దీంతో వర్షం పడేటప్పుడు ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకడం గానీ, విద్యుత్ వైర్లను పట్టుకోవడం గానీ చేయకూడదన్నారు. గాలి, పిడుగులు పడే టైంలో ఎక్కడ విద్యుత్తు స్తంభాల కింద ఉండరాదు అన్నారు. ఇప్పటికే విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు చేశామని ఎక్కడైనా గ్రామాలలో విద్యుత్ పట్ల గాలికి లైన్ల పై చెట్లు పడటం, విద్యుత్ స్తంభాలు ఇరుకపోవడం వంటివి ఉంటే ఆలస్యం చేయకుండా విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది సద్వినియోగం చేసుకోవాలి



**వాకాడు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమమును రైతులు సద్వినియోగం చేసుకోవాలని వాకాడు వ్యవసాయ శాఖ అధికారిని దీప తెలిపారు. మంగళవారం మండలంలోని కల్లూరు, జువ్వి నట్టు పంచాయతీలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన శుద్ధి వలన కలుగు ప్రయోజనాలు, సీజన్లో నారు మడి, బీజామృతంతో విత్తన శుద్ధి, ఎరువుల వలన కలుగు ప్రయోజనాలు గురించి వివరించారు. పశువులు గొర్రెలు, మేకలు సీజనల్ వ్యాధులు నివారణ, మత్స్యకార,పథకాలు, రాయితీలు గురించి పశుసంవర్ధక శాఖ సిబ్బంది రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భాస్కర్ రెడ్డి, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి- ఎంపీపీ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేయాలని పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డప్ప పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మంచినీటి నాణ్యత పరీక్షలు, వీధి దీపాల నిర్వహణ,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి, గ్రామపంచాయతీ కార్యక్రమాలకు సంబంధించి మంగళవారం పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ లు, త పంచాయతీకి ఇద్దరు చొప్పున వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు రెడ్డప్ప ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిర్వహణలో వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ల పాత్ర కీలకమైందని, పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ,శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు లతా, రెడ్డి ప్రకాష్ , హరిబాబులు ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు.గ్రామపంచాయతీ పరిపాలనా కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాలు, ఇతర అంశాలకు సంబంధించి బుధవారం (నేడు) కూడా శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## వర్షాల సమయంలో వేరుశనగ పంటలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఈనెల 14 నుండి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఈదురు గాలులతో కూడిన అధిక వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేరుశనగ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాంతీయ వ్యవసాయా పరిశోధనా స్థానం ఒక ప్రకటనలో తెలిపింది. వేరుశనగ రైతులు పంటను తీసి వున్నట్లు అయితే చెట్ల మొదల్లను నిటారుగా నిలబెట్టుటవలన వర్షము పడినా కాయల మీద నీళ్ళు నీలవవు, కాబట్టి కాయలలో గింజలు మొలకెత్తవు. పూర్తిగా ఆరని పంటను తుఫాను వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు పీకిన వేరుశనగ చెట్లపై టార్పాలిన్ పట్టలు కప్పుటవలన నష్టాన్ని నివారించుకోవచ్చు. కల్లాల మీద ఉన్న కాయలు వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలి. నూర్పిడి చేసిన కాయలు తడ వకుండ చూచుకోవాలి. గింజ గట్టి పడే దశ నుండి కోత దశ వరకు పంట పాడవకుండా ఉండి, నిద్రావస్థ కలిగిన రకాలలో నష్టం తక్కువగా ఉంటుంది, నిద్రావస్థ లేనటువంటి రకాలు నీట మునిగితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి కోతకు వచ్చిన పంటను తీయవలెను. వర్షాకాల పంట దశలో ఉన్న వేరుశనగ పంట విత్తనం వేసిన 2-3 రోజుల సమయంలో ఉన్నప్పుడు మూడు రోజుల కన్నా ఎక్కువగా నీటి మునిగితే మొలకశాతం తగ్గుతుంది. ఈ దశలో వీలైనంత తొందరగా నీటిని పూర్తిగా బయటకు తీసివేయడం వల్ల విత్తనంకు ఎటువంటి నష్టం జరగదు. అలా కాక నీరు తీయడానికి వీలు లేక మొలక దెబ్బ తింటే విత్తనం వేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. పొలంలో నిలిచి ఉన్న నీరు మురుగు కాలువల ద్వారా బయటకు వెళ్లేటట్లు బోదెలు ఏర్పాటు చేసుకోవాలి.

## సమస్యలకు నిలయంగా పెద్ద కన్నలి

### - బీసీ కాలనీ చినుకు పడితే చిత్తడే..



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి పంచాయతీ బీసీ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. గతంలో బీసీ కాలనీ కు సీసీ రోడ్డు మంజూరు అయింది. అప్పటి కాంట్రాక్టర్ సుమారు ఒక కిలోమీటర్ దూరం ఉన్న సిసి రోడ్లు అటువైపు ఇటువైపు వేసి మధ్యలో సగభాగం వదిలేశారు. గ్రామ పంచాయతీలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉండటంతో నిత్యం భారీ వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. రైతులు పొలం పనులు చేసుకునేందుకు ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. చినుకు పడితే మట్టి రోడ్డు చిత్తడి చిత్తడిగా మారి వాహనదారులు గ్రామానికి వెళ్లాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. మట్టిరోడ్డు గుంతల్లో పడి పలువురు గాయాలు పాలవుతున్నారు. గ్రామానికి సమీపంలోనే ఆరు రోడ్లతో జాతీయ రహదారిని నిర్మించారు. జాతీయ రహదారి చేరుకోవాలంటే ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు. కూలి పనులకు వెళ్లే కార్మికులు. వివిధ పనులు నిమిత్తం పట్టణానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పెద్ద కన్నలి పంచాయతీలో బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, హరిజనవాడ, గ్రామంలోనూ మురికి కాలువలు పూర్తిగా లేవు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడంతో ఈ నీటిని త్రాగుతున్న ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. ఇటీవల విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని బల్బులు వెలగడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. పల్లె పండగ, వారోత్సవాలలోనైనా గ్రామంలో సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



## వర్షంలో సైతం ..పల్లె పండుగ..

**ఎస్‌ఆర్ పురం, మేజర్ న్యూస్:** వర్షంలో సైతం పల్లె పండగ వారోత్సవాలను పంచాయతీ ఎంపీడీవో మరియు అధికారులు నిర్వహించారు అందులో భాగంగా మంగళవారం మండలంలోని డీకే మర్రిపల్లి లో ఐదు లక్షల రూపాయలు వేయడంతో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మోహన్ మురళి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము క్రింద నూతనముగా మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణము లో నాణ్యత పాటించాలని పంచాయతీ వారోత్సవాల్లో అన్ని పంచాయతీలు తమ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు భూమి పూజలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి తో పాటు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కార్యదర్శి నరేష్ పంచాయతీ కార్యదర్శి జ్యోతినాథ్, అసిస్టెంట్ ఇంజనీర్ భరత్, ఏపీవో చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ రామ్మూర్తి, ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా అటవీ శాఖ అధికారిగా పీ. వివేక్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన పి .వివేక్ అనంతరం మంగళవారము ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ను కలిసి పుష్పగుచ్చాలు సమర్పించారు

## కార్తీక్ లైవ్ షోకు విద్యార్థులను ఉచితంగా అనుమతించాలి

### ఎస్వియూ వైసిపి విద్యార్థి విభాగం విసికి వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఈనెల 26న ఎస్వీ యూనివర్సిటీ పరిధి లోని తారకరామా స్టేడియంలో నిర్వహిం చే సింగర్ కార్తీక్ లైవ్ షోకు ఎస్వి యు విద్యార్థులను అనుమతించాలని వైఎస్ ఆర్ విద్యార్థి విభాగం యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్, బిడివిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ యుగంధర్ విసికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం యూనివర్సిటీ వీసీ అప్పారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని తారకరామా స్టేడియంలో ఎప్పుడు జరిగిన విధంగా మ్యూజిక్ లైవ్ షోకు మీట్ అండ్ గ్రేట్ ప్లస్ ఎంట్రీ కి 7499, ఫ్యాన్ ఫిట్ ఫైనల్ ఫేస్ 1999, ఎంఐపీ పేస్ 1కి 3999, విఐపి పేస్ 2కి 1299, జనరల్ యాక్సిస్ పేస్ కి 699 రూపాయలతో వివిధ రకాల పేర్లు టికెట్లు విక్రయించి పెద్ద మొత్తంలో విద్యార్థుల నుంచి దోచుకుంటున్నారన్నారు. గతంలో నిర్వహించిన ప్రోగ్రామ్లకు ఇలాంటివి ఎప్పుడూ జరగలేదని దారుణం అన్నారు. విద్యార్థుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఎస్వీ యూనివర్సిటీ గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న ఈవెంట్ కు యూనివర్సిటీలో చదివే విద్యార్థికి ఉచితంగా అనుమతించకపోవడం దారుణం అన్నారు. కావున లైవ్ షో ఈవెంట్ కు ఎస్వియూ స్టూడెంట్ ఐడి కార్డు కలిగిన ప్రతి విద్యార్థికి పిన్ పిట్ ఫైనల్ పేస్ 2, వీఐపీ పేస్ 2 ద్వారా అనుమతించాలన్నారు. లేనియెడల ఈ లైవ్ షోకు తక్షణమే పర్మిషన్ రద్దు చేయాలని కోరారు. లైవ్ షో కి విద్యార్థులను అనుమతించిన ఎడల పర్మిషన్ రద్దు అయ్యే వరకు పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ఈవెంట్ ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాలు నాయకులు ఏపీ వీహెచ్ఎస్ జిల్లా అధ్యక్షుడు రూకేష్, విద్యార్థి నాయకులు ముని, నరేష్, లిఖిత్, మురళి, దినేష్, మునీంద్ర, బాలాజీ, సాయి పాల్గొన్నారు.

### జాతీయ సహాయ కార్యదర్శిగా

## ఎంపికైన జనార్ధన్‌కు సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్ :** కమ్యూనిటీ పారామెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్ పలమనేరు పట్టణానికి చెందిన జనార్ధన్ డివిజన్ స్థాయి నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రస్తుతం జాతీయ సహాయ కార్యదర్శిగా పదోన్నతి రావడం జరిగిందన్నారు. ఈ బాధ్యతలు రావడానికి పెద్దలు గురువర్యులు సోదర సమానులు అయిన ప్రస్తుత జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్యూనిటీ పారామెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వ్యవస్థాపకులు వి బి టి రాజుకి జాతీయ ఉపాధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకర్ రావుకు పలమనేరు డివిజన్ సభ్యులందరి తరఫున కృతజ్ఞతలుతెలిపారు. మంగళవారం సభ్యులందరూ కలిసి జాతీయ సహాయ కార్యదర్శిగా కృష్ణమ్మ గారి జనార్ధన్ ను నియమించిన సందర్భంగా ఘనంగా సన్మానించడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మనోహర్, డివిజన్ కోశాధికారి అరుణ, వాసుదేవన్, చరణ్, హేమగిరి,ఏసు రాజు, సాత్విక రాజు, సుబ్రమణ్యం, జగదీష్, రెహనా, ప్రసన్న, లక్ష్మీ,రాణా ప్రతాప్, సుకన్య,ఆన్సర్, వరదరాజు, తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర 2047 తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ నేపథ్యంలో జిల్లా గ్రోత్ రేట్ 15 శాతం పైన ఉండేలా గ్రోత్ ఇంజన్లతో ఆచరణాత్మక జిల్లా ప్రణాళికలు తయారీలో ఐఐటీ తిరుపతి మరియు పలువురు సబ్జెక్ట్ నిష్ణాతుల సలహాలు సూచనలు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నుండి ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ మరియు సబ్జెక్ట్ నిపుణులతో స్వర్ణాంధ్ర 2047 తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీ, పలు అంశాలపై వర్చువల్ విధానంలో కలెక్టర్ జెసి శుభం బన్సల్ మరియు సంబంధిత అధికారులతో కలిసి చర్చించారు. జిల్లా గ్రోత్ రేట్ 15 శాతానికి తగ్గకుండా మన జిల్లా పొటెన్షియల్ గ్రోత్ రేట్ ఉండేలా పలు అంశాలపైన పర్యాటక మరియు ఆతిథ్య రంగం, విద్యా, పరిశ్రమలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రమోషన్, ఎలక్ట్రానిక్ హబ్ గా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీకి వారి సూచనలు ఎంతగానో దోహదం చేస్తాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పలు కేటగిరీలకు చెందిన



ప్రజానీకం స్వర్ణాంధ్ర 2047 సంబంధించి సుమారు 70 వేలకు పైగా ఫీడ్బ్యాక్ పంపడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వట్రపాళెం ను సందర్శించిన ఎమ్మెల్యే డా. ఎన్ విజయశ్రీ

**సూళ్లూరు మేజర్ న్యూస్:** భారీ వర్షం కురుస్తుండంతో సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం అయిన లోతట్టు ప్రాంతాన్ని మంగళవారం సాయంత్రం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మున్సిపల్ కమీషనర్ ' సూళ్లూరుపేట తహసిల్దారు మురళి క్రిష్ట తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి ఎ కిషోర్ వాట్రపాళెం ను సందర్శించారు. అనంతరం అక్కడ నివాసాలు ఉంటున్న వారితో ఆమె మాట్లాడుతూ రానున్న 2 రోజులు వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి వెళ్లాలని ఏదైన అత్యవసర పరిస్థిల్లో తప్ప బయటకు పోవద్దని వారికి అవగాహన కల్పించారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరస్కరించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు మీకు అందుబాటులో ఉంటారని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆలీ 'శివ తదితరులు పాల్గొన్నారు.





## తుఫాన్ పునరావాస కేంద్రాలను ఎంపీడీఓ పరిశీలన

**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు మండలంలోని తూపిలి పాలెం లోని ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాలను వాకాడు ఎంపీడీవో అన్నపూర్ణారావు పరిశీలించారు. మంగళవారం వాకాడు మండలంలోని తూపిలి పాలెం సముద్రం ముఖద్వారం వద్ద నివసిస్తున్న గిరిజన కుటుంబాల తో ఎంపీడీవో మాట్లాడి తుఫాన్ పునరావాస కేంద్రానికి ముందస్తుగా తరలించారు, సముద్రం తీరాన నివసిస్తున్న పసిపిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఎంపీడీవో తల్లిదండ్రులకు సూచించి అవగాహన కల్పించారు సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ఆయన సూచించారు, ఆయన వెంట ఈవో పీఆర్డి ఉమామహేశ్వర రావు సిబ్బంది తదితరులు ఉన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లో అధిక రేట్లకి మద్యం షాపులో మద్యం విక్రయాలు.



### మందు బ్రాండ్ ను బట్టి క్వార్టర్ బాటిల్ పై

# రూ.20 నుండి రూ.50 వసూళ్లు

### - చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

**తడ మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గంలో తడ, సూళ్లూరుపేట లో ఉన్న మద్యం దుకాణాలలో సిబ్బంది ఇష్టానుసారంగా మద్యం బ్రాండ్లను బట్టి 20 రూపాయలు నుండి 50 రూపాయలు వరకు వసూలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళవారం తో స్వస్తి పలకడంతో ఇప్పటివరకు ప్రభుత్వం మద్యం దుకాణాల్లో ఉన్న మద్యాన్ని అధిక రేట్లు విక్రయించి జేబులు నింపుకున్నారు మందుబాబులు జోకులు చిల్లు పడింది. ప్రభుత్వ మద్యం దుకాణాలలో వున్న మద్యం దాదాపుగా స్టాక్ మొత్తం ఖాళీ అయ్యే పరిస్థితిలు నెలకొన్నాయి. రూ.150 ఉన్న క్వార్టర్ బాటిల్ పై 20 రూపాయలు 50 రూపాయలు కు ఇష్టం వచ్చినట్లు అమ్మి జోబులు నింపుకున్నారు. ఏ షాప్ కి వెళ్లి అడిగినా తక్కువ రేట్ల గల మద్యం దొరికే పరిస్థితి లేదు దీనిని కట్టడి చేయాల్సిన సూళ్లూరుపేట ఎక్సైజ్ శాఖ అధికారులు పరివేక్షణ గాలికి వదిలేయడంతో దుకాణదారులు ఆడింది ఆట పాడింది పాటగా సాగిపోయింద ని మందు బాబులు వాపోయారు. ఇక నేటి నుండి ప్రైవేటు బ్రాందీ షాపులలో ఏ విధంగా జరుగుతుందోనని మందుబాబులు గుసగుసలాడుతున్నారు.



## అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శప్రాయుడు

**సీతమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారత దేశ మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త అవుల్ పకీర్ జైనులబ్ధీన్ అబ్దుల్ కలామ్ ను నేటి యువత ఆదర్శప్రాయంగా తీసుకోవాలని సీతమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి తెలిపారు. మంగళవారం నగరం లోని స్థానిక సీతమ్స్ కళాశాల ఆవరణలో మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలామ్ జన్మదిన వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ క్షిపణి విభాగానికి అబ్దుల్ కలాం ఎనలేని సేవ చేశారని, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి దేశానికి సేవ చేశారన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ శరవనన్, అకడమిక్ అడ్వైసర్ నారాయణ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సీతమ్స్ కళాశాల చైర్మన్ రంగనాథం, మేనేజింగ్ ట్రష్టి కల్పజ, సెక్రటరీ బద్రీనారాయణ అభినందించారన్నారు.

## నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లా లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో, వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్నిపాఠశాలలకు జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు

# తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించండి

**అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయద్దండి**
**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల తిరుపతి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు ప్రయాణాలు చేయవద్దని, కాజ్వేలపై నీరు ప్రవహిస్తున్న సందర్భంలో పొరపాటున కూడా దాటరాదనీ, జిల్లా యంత్రాంగం అంతా కూడా ఎటువంటి ఆస్తి నష్టం, మానవ, పశు ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టి ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలుపుతూ జిల్లా కేంద్రంలో, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేసామని, సంబంధిత అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో పర్యటించి డ్రెయిన్లు ఎక్కడైనా బ్లాక్ అయిన వాటిని క్లియర్ చేయడం, ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని, కోస్తా తీర ప్రాంతాల్లో మత్స్యకారులను అప్రమత్తం చేసి సముద్రంలోకి వేటకు వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. అధికారులందరూ 24/7 వారి ప్రధాన కార్యస్థానం నందు అందుబాటులో ఉండాలని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అప్రమత్తం చేయాలని సూచించారు. కోస్తా తీర ప్రాంతాలైన గూడూరు డివిజన్ కోట, చిల్లకూరు, వాకాడు మండలాలు, సూళ్లూరుపేట డివిజన్ నందు తడ తదితర మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని, నిత్యావసర సరుకులు తగినంత అందుబాటులో అన్ని మండలాలలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. చెరువులు, కాలువల వెంబడి అధికారులు పర్యటించి కరకట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఎస్డిఆర్ఎఫ్ బృందాలను గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు అందుబాటులో ఉంచామని తెలిపారు. కాజ్ వేలపై నీరు ప్రవహిస్తుంటే దాటడానికి అనుమతించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్, ఆర్ అండ్ బి పంచాయితీ రాజ్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి విపత్తును అయినా ఎదుర్కునేందుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని, భారీ వర్షాల నేపథ్యం లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో మరియు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో సైక్లోన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ఏదైనా సహాయం, సమాచారం కోసం క్రింది నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ తుఫాను కంట్రోల్ రూమ్ నెంబర్: 0877-2236007, గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8624252807, సూళ్లూరుపేట ఆర్‌డిఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8623295345, తిరుపతి ఆర్‌డిఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 7032157040, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 9966524952.